


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి | భద్రాద్రి

బుధవారం | 15 | అక్టోబర్ | 2025 | పేజీలు : 7

# చారిత్రిక సభకు సన్నద్ధం కండి




**-గ్రామ గ్రామాన ప్రచారం**
**-భారీ జన సమీకరణ**
**-బిసి రిజర్వేషన్‌పై దొంగాట తగదు**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**


**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న జరిగే చారిత్రక సభకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఖమ్మం బహిరంగ సభ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోనున్నదని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. కర్నాటి భానుప్రసాద్ అధ్యక్షవహించిన ఈ సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టు పార్టీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని స్వాతంత్ర ఉద్యమ సందర్భంగా సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ

మిగతా 2లో..

# ఒక ఆస్తి..!

**-ఇద్దరు అన్నదమ్ములు.. ఘర్షణలు**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఒక ఆస్తి కోసం ఇద్దరు అన్నదమ్ముల మధ్య విబేధాలు. ఎటు చెప్పలేని తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపణ. ఆస్తి పంపకం కాస్త ఇల్లు దాటి, రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లింది. ఖమ్మంలో ఇప్పుడు ఈ సమస్య శాంతి భద్రతల సమస్యగా మారిపోయింది. అంతే కాదు సోషల్ మీడియాలో ఆరోపణలు, ప్రత్యారోపణలతో వేడేక్కిస్తున్నారు. ఒక రాజకీయ పార్టీ లోని అంతర్గత వ్యవహారాలతో పాటు మరో రాజకీయ పార్టీ ప్రేరేపిస్తుందన్న ఆరోపణలు సోషల్ మీడియాలో చోటు చేసుకుంటున్నాయి. చివరిగా ఖమ్మం కార్పోరేషన్‌కు చెందిన ఓ కార్పొరేటర్ ఆమె భర్త ఆందోళనలు, అరెస్టుల వరకు దారి తీసింది. ఈ ఆస్తి వ్యవహారం దాడులకు, రాజకీయ ఆరోపణలకు దారి తీయడంతో పాటు నగరంలో సర్వత్రా చర్చకు ఎందుకు దారితీస్తుందన్న అంశంలోకి వెళితే... చేకూరి సత్యంబాబు ఖమ్మం నగరంలో ధనవంతులలో ఒకరు. పలు వ్యాపారాలను నిర్వహించే వారు. చిట్‌ఫండ్స్, హోటల్స్, జిన్నింగ్ మిల్లులు కూడా ఉన్నాయి. ఆయనకు శ్రీధర్, చంద్రశేఖర్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. విశేషం ఏమిటంటే శ్రీధర్‌కు ఒక రాజకీయ పార్టీకి చెందిన కుటుంబంతో బంధుత్వం ఉంటే చంద్రశేఖర్ ది అదే పరిస్థితి. ఇద్దరి మధ్య ఆస్తి

మిగతా 2లో..















# చారిత్రిక సభకు సన్నద్ధం కండి

(మొదటిపేజీ తరువాయి)
మాత్రమేనన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశపు నడిబొడ్డున స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్న నిజాం రాజరికాన్ని కూలదోసి రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు మహోత్తర తెలంగాణ పోరాటాన్ని నిర్వహించింది కూడా కమ్యూనిస్టులేనని సాంబశివరావు తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం బహుముఖ పోరాటాలు నిర్వహించి పోరాట విజయాలను సాధించిందని, భూమి విలువలు గుర్తించి దున్నే వానికి భూమి దక్కాలని చారిత్రక పోరాటాలు నిర్వహించిందన్నారు. 100 పోరాట చరిత్రను, త్యాగాలను నేటి తరానికి తెలియజేసేందుకు శత వసంత సంబరాల ముగింపు వేడుకలను ఖమ్మంలో అత్యంత ఘనంగా నిర్వహించాలని సిపిఐ నిర్ణయించిందన్నారు. లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరు కానున్నారని సాంబశివరావు తెలిపారు. బహిరంగ సభ, ప్రదర్శనకు సంబంధించి గ్రామ గ్రామాన ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. బహిరంగ సభను పురస్కరించుకుని సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించడంతో పాటు ప్రత్యేక కళారూపాలను రూపొందించాలని ఆయన కోరారు. పార్టీ వందేళ్ల చరిత్ర సమకాలీన రాజకీయాలు, ఆర్థిక సామాజిక పరిస్థితులను వివరిస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు.

**బిసి రిజర్వేషన్లపై దొంగాట...**
రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లపై కొన్ని రాజకీయ పార్టీలు దొంగాట ఆడుతున్నాయని సాంబశివరావు ఆరోపించారు. మద్దతు ప్రకటిస్తూనే మరో పక్క రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తెలిపారు. బిసి రిజర్వేషన్ల అమలుకు సిపిఐ కట్టుబడి ఉన్నదని బిసిలకు 42 శాతం అమలు కోసం జరిగే పోరాటాలకు సిపిఐ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. బిజెపి బిసి వ్యతిరేకిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 18 మాసాలుగా ఉద్యోగ విరమణ చేసిన వారికి రావాల్సిన ఆర్థిక మొత్తాలను ప్రభుత్వం అందించడం లేదని తక్షణం అందించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షనర్లు చేపట్టే ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఒక ఆస్తి..!

(మొదటిపేజీ తరువాయి)



పంచాయతీని తొలుత వామపక్షానికి చెందిన ప్రధాన నాయకుడు పరిష్కరించాడు. చిన్నవాడైన చంద్రశేఖర్‌కు రూ. 100 కోట్ల మేర ఆస్తి అప్పగించాలని తీర్పు చెప్పాడు. ఆ తీర్పును కాదంటూ శ్రీధర్ వేరే వారిని ఆశ్రయించాడు. ఈ క్రమంలోనే వారి ఇండ్లపై దాడులు, ప్రతిదాడులు చోటు చేసుకున్నాయి. తన మాట వినని చోట తాను తిరిగి మాట్లాడబోనని నేను చెప్పిన తీర్పును అమలు చేస్తే సరి లేదంటే ఆ విషయం నాకు చెప్పవద్దంటూ వామపక్ష నేత తన పెద్దరికాన్ని కాపాడుకున్నట్లు సమాచారం. ఇక ఈ పంచాయతీలోకి చాలా మంది తలదూర్చారు. చంద్రశేఖర్‌కు బంధువులైన డోర్నకల్‌కు చెందిన ఒక లిక్కర్ వ్యాపారి తన దందాతో ఖమ్మంలో చంద్రశేఖర్‌కు అనుకూలంగా భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. రెండు మూడు రోజుల క్రితం డోర్నకల్‌కు చెందిన కొందరు తమపై దాడికి యత్నించారని కార్పొరేటర్ మంజుల ఆమె భర్త మిక్కిలినేని నరేంద్ర ఆందోళనకు దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక ఆ తర్వాత నుంచి సోషల్ మీడియాలో యుద్ధం ప్రారంభమైంది. మిక్కిలినేని నరేంద్ర సెటిల్‌మెంట్ గ్యాంగ్ నడుపుతున్నాడని అతన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కొందరు పోస్టింగులు పెడుతూ ఆయన ప్లాట్లు రాయించుకున్నాడని ఆరోపణలు చేస్తుండగా మరో పక్క దీని వెనక బిఆర్ఎస్ హస్తం ఉందని లిక్కర్ వ్యాపారి గ్యాంగులను కొందరు ప్రోత్సహిస్తున్నారంటూ మాజీ మంత్రిని కూడా ఈ వివాదంలోకి లాగే ప్రయత్నం చేస్తున్నారు. ఒక ఆస్తి, ఇద్దరు అన్నదమ్ముల పంచాయతీ ఇప్పుడు పోలీసులకు, రాజకీయ నాయకులకు కూడా ఇబ్బందికరంగా మారింది. సిఎంవో నుంచి పోలీసుల పై ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆరోపిస్తూ పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని కార్పొరేటర్ మంజుల బహిరంగంగానే ఆరోపించారు. ఇదిలా ఉండగా వివాదరహితుడిగా పేరొంది ఎటువంటి పంచాయతీలోనూ తలదూర్చని పెద్దమనిషిగా పేరున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సైతం ఈ వివాదంలోకి లాగుతూ మిక్కిలినేని నరేంద్రను మంత్రి అనుచరుడిగా చిత్రీకరిస్తూ విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు ఖమ్మంలో ఇద్దరు అన్నదమ్ముల ఆస్తి వివాదం శాంతి భద్రతల సమస్యగా మారింది. కొన్ని రాజకీయ పార్టీలు ఏటో ఒకవైపు మద్దతుగా నిలిచి అనుకూల వ్యతిరేక ప్రకటనలు చేస్తున్నాయి. అటు పోలీసులను ఇటు రాజకీయ నాయకులను భాగస్వాములను చేస్తూ ఒక రగడగా మారిన ఈ పంచాయతీకి పరిష్కారం ఎప్పుడు లభిస్తుందో చూడాలి. ఇద్దరు అన్నదమ్ముల ఆస్తి వ్యవహారం ఒక ప్రధాన సమస్యగా మారిన ఈ ఆస్తి వివాదం ఏ పరిస్థితికి దారి తీస్తుందో వేచి చూడాలి.

# కౌలు రైతుకు తప్పని కష్టం

**-ఈ ఏడాది దెబ్బతీసిన అతివృష్టి**
**-వరి పైనే ఆశలు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రకృతి వైపరీత్యాలు కౌలు రైతుల పాలిట శాపాలుగా మారాయి. వరుసగా నాలుగేళ్ల నుంచి నష్టాలు, కష్టాలు తప్ప ఒరిగింది ఏమి లేదు. పంట నష్టపోతే పరిహారం భూ యజమానులకు అందుతుంది తప్ప కౌలు రైతులకు ప్రభుత్వ పరంగా కనీస ఆర్థిక సాయం అందడం లేదు. వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పులలో భాగంగా కౌలు రైతుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వ్యవసాయ రంగంలో ఇప్పుడు కౌలు రైతుల సంఖ్య రాష్ట్రంలో సగం జిల్లాల్లో సగానికి ఎక్కువే. ప్రభుత్వ లెక్కల ప్రకారమే కౌలు రైతుల సంఖ్య 38 శాతం. పెరిగిన పట్టణీకరణ నేపథ్యంలో 10 ఎకరాల ఆసామి ఎవరు గ్రామాల్లో ఉండి వ్యవసాయం చేయడం లేదు. జామాయిల్, సుబాబులు, పామాయిల్ లాంటి దీర్ఘకాలిక పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. గతంలో పంటలు పండిన తర్వాత కౌలు చెల్లించే పద్ధతి ఉండేది. నమ్మకాలు కోల్పోతున్న వేళ ముందస్తు చెల్లింపులు వచ్చాయి. కౌలు చెల్లిస్తేనే భూమిలోకి దిగి వ్యవసాయ పనులు ప్రారంభించే పరిస్థితి ఏర్పడింది. ముందుగా డబ్బులు చెల్లించి పత్తి, మిర్చి, అపరాలు, మొక్కజొన్న మొదలైన పంటలను సాగు చేస్తే గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రకృతి సహకరించక దిగుబడి రాకపోవడం అతివృష్టి లేదా అనావృష్టిలో పంటలు దెబ్బతీనడం జరుగుతుంది. నాలుగేళ్లుగా ఇదే తంతు. ఈ ఏడాది పరిస్థితి మరీ ఘోరం. పత్తి రైతు పరిస్థితి దయనీయంగా మారింది. సీజన్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు వర్షం కురుస్తూనే ఉంది. తొలి దశల్లోనే అతివృష్టికి మెట్ట పంటలు ముఖ్యంగా పత్తి చేలు దెబ్బతిన్నాయి. కాస్త మెరక చేలు వర్షాలకు తట్టుకుని నిలబడి నాలుగు పత్తి కాయలు కాస్తే ఇప్పుడు వాటిని తీసే పరిస్థితి లేదు. రోజు వర్షం పడుతుండడంతో పత్తి నల్లబడిపోతుంది. ఈ ఏడాది ఎకరానికి రెండు మూడు క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. ధర కూడా అంతంత మాత్రమే. ఈ ఏడాది కౌలుకు తీసుకుని పత్తి సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పటికే చెల్లించిన కౌలు కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెసర, మినుములు మొదలైన అపరాల పంటలు ఈ ఏడాది కోసే పరిస్థితి లేదు. మిరప తోటల పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదు. అధిక వర్షాలకు మిర్చి తోటలు ఎర్రబారి పోతున్నాయి. ఈ ఏడాది కౌలు రైతుల ఆశలు మాగాణిపైనే. ఇప్పటి వరకు ఫర్వాలేదనిపిస్తున్న కోతలకు వచ్చే ముందు అనుకూల వాతావరణం లేకపోతే మాగాణికి ఇబ్బందులు తప్పకపోవచ్చు. కౌలు రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. అప్పుల ఊబిలోకి కూరుకుపోయి చివరకు పట్టణాల్లో రోజు వారి కూలీలుగా మారిపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కౌలు దారి చట్టాన్ని అమల్లోకి తెచ్చి కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలు చేయాలి

**-అదనపు కలెక్టర్ శ్రీజ**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ తెలిపారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద జిల్లాలో అనుమతులు, రెన్యూవల్స్ కోసం వచ్చిన దరఖాస్తులలో ఆమోదించినవి, తిరస్కరించిన, పెడింగ్‌లో ఉన్న వాటిపై సమీక్షించారు. యాక్ట్‌ను తూచ తప్పకుండా పాటించాలన్నారు. ఆసుపత్రులను సీజ్ చేసిన తర్వాత కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులలో సరైన ఆధారాలతో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాల కొనుగోలు నిబంధనల ప్రకారం జరగాలని, నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. పెద్ద యంత్రాల కొనుగోలు ఈ ప్రోక్యూర్‌మెంట్ చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డిసిపి ప్రసాదరావు, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి. కళావతి బాయి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో చందునాయక్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రెహనాబేగం, ప్రోగ్రాం అధికారులు వెంకటరమణ, రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో మండల కార్యాలయాలు

**-సమీకృత మండల కార్యాలయ నిర్మాణ మ్యాపును పరిశీలించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సకల సౌకర్యాలతో మండల కార్యాలయ సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. మ్యాపును పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండేవిధంగా నిర్మించాలని దీనికి తగినవిధంగా ప్రణాళికలు, భవనాలు, కావాల్సిన వసతుల నమూనా తయారు చేయాలన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపిడివో, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలు అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. అంతర్గతంగా 30 అడుగుల రోడ్డు, ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలన్నారు. మండల కార్యాలయ సముదాయానికి అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేవిధంగా ప్లాన్‌లో పొందుపర్చాలన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగునీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని, పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. ప్రతి ఫ్లోర్‌లో ప్రజలకు వెయిటింగ్ ఏరియా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి డిఈ భగవాన్, ఏఈ కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వాహనాల తనిఖీ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎమర్జెన్సీ సేవల వాహనాలను జిల్లా ఎమర్జెన్సీ సేవల అధికారి దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. మంగళవారం 108 ఎమర్జెన్సీ వాహనాన్ని, 1962 (పశు సంచార) వాహనం, 102 (తల్లి బిడ్డ, అమ్మ ఒడి) వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల పనితీరు, రోజు వారి కేసుల సంఖ్య, రికార్డులను ఎమర్జెన్సీ సేవల అధికారి దుర్గాప్రసాద్ పరిశీలించారు. 108 ఉద్యోగులు ఎమర్జెన్సీ సమయంలో గోల్డెన్ అవర్ తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. వైరా నియోజక వర్గంలో 1962 వాహనం అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. 102 వాహనం గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పైలెట్ నల్లమల వీరభద్రం, ఈఎంటి గొల్లమందల కృష్ణ, 1962 సిబ్బంది, పశు వైద్యాధికారి సౌమ్య, మురళి, కెప్టెన్ సతీష్, సలీం, 102 సిబ్బంది ఉగ్గం మహేష్ తదితరులు ఉన్నారు.



# సామూహిక సీమంతాలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఖమ్మం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని గోపాలపురం సెక్టార్‌లో సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. రోటరీ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో పోషణ్ మాసంలో భాగంగా సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో వీరభద్రమ్మ మాట్లాడుతూ పోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషక ఆహార లోపాన్ని గుర్తించి వారికి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహార లోపాన్ని నివారించేందుకు బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుందన్నారు. ప్రధానంగా రక్తహీనతను నిర్మూలించడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ విద్యార్థులకు యాక్టివిటి మెటీరియల్స్‌ను ప్రదర్శించారు. చిన్నారులు ఫ్యాన్సీ డ్రెస్‌లో ప్రదర్శనలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం. కోటేశ్వరి, కోఆర్డినేటర్ లలిత, ఏఎన్ఎం, ఆశలు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో నిధులు మళ్లింపు వాస్తవమే..

-ప్రజాపక్షం వరుస కథనాలతో కదలిన డొంక
-52లక్షల పైన దారి మళ్లినట్టు గుర్తించిన అధికారులు
-పూర్తి విచారణ చేయాలని కమీషనర్‌కు ఆదేశాలు
-ఆర్‌డిఎంఏ సాహిద్ మసూద్




వైరా మున్సిపాలిటీలో
దారి మళ్లిన జనరల్ ఫండ్..!
-ప్రైవేటు ఖాతాలకు రూ. 80 లక్షలు బదలాయింపు
-ఖమ్మం యాక్సిస్ బ్యాంకులో నగదు డ్రా చేసిన అకౌంటెంట్
-ప్రత్యేకాధికారికి తెలియకుండానే నిధుల మళ్లింపు
ప్రజాపక్షం/ ఖమ్మం : వైరా మున్సిపాలిటీలో జనరల్ ఫండ్ నిధులకు రెక్కలొచ్చాయి. ప్రజా ఉపయోగ పనులకు ఖర్చు చేయాల్సిన డబ్బు ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లో జమ అయింది. లక్షలాది రూపాయలు దారి మళ్లడంతో మున్సి పాలిటీ సిబ్బంది అవినీతి బాగోతం మరోసారి బయటప డింది. అదనపు కలెక్టర్ శ్రీజ వైరా మున్సిపాలిటీకి ప్రత్యేకా ధికారిగా ఉండగా రూ. 80 లక్షల నిధు లను దారి మళ్లించారంటే సిబ్బంది
మిగతా 2లో


**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో దారి మళ్లిన జనరల్ ఫండ్ అనే శీర్షికను ఆగస్ట్8న ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ కథనాలకు స్పందించిన అధికార యంత్రాంగం వైరా మున్సిపాలిటీలో జనరల్ ఫండ్ మళ్లింపుపై విచారణకు ఆదేశించారు. మంగళవారం వైరా మున్సిపాల్ కార్యాలయానికి వరంగల్ ఆర్‌డిఎంఏ షాహేద్ మసూద్ విచారణకు వచ్చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జనరల్ ఫండ్‌లో నుంచి నిధులు మళ్లిన మాట వాస్తవమేనని ఇంకా పూర్తిస్థాయిలో విచారణ చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు తెలిసిన సమాచారం ప్రకారం సుమారు రూ.54లక్షల చిలుకు నిధులు దుర్వినియోగం అయినట్టు గుర్తించడం జరిగింది. మరికొంత విచారణ చేపడితే పూర్తి స్థాయిలో చేపడితే ఎంత నిధులు దారి మళ్లాయి, ఎవరెవరి ఖాతాలకు మళ్లాయి అనే దానిపై లోతుగా విచారణ చేయాల్సి ఉందని, ఆ విచారణకు సంబంధించి చెక్కులు వ్రాసిన కాపిని చూసిన ఆర్‌డిఎంఏ మున్సిపాల్ కమీషనర్ గురులింగంకు ఆ కాపీ ఆధారంగా పూర్తి స్థాయిలో విచారణ చేసి వాస్తవాలను నివేదిక రూపంలో అందించాలని ఆదేశించారు. ప్రజాపక్షం దినపత్రిక ముందే చెప్పిన విధంగానే వైరా మున్సిపాలిటీలో నిధులు పెద్ద ఎత్తున దారి మళ్లిన మాట వాస్తవమేనని అధికారులు విచారణలో తెలుసుకున్నారు. నిధులు మళ్లింపుపై ఇప్పటికే



ఒక పక్క ఆర్‌డిఎంఏ అధికారులు విచారణ చేపట్టగా మరోపక్క అదనపు కలెక్టర్ మున్సిపాల్ ప్రత్యేక అధికారిని శ్రీజ కూడా విచారణ ఆదేశించినట్లు సమాచారం. మున్సిపాలిటీ ఖజానాను ఇష్టానుసారంగా చెక్కులు వ్రాసుకోవడం పట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క మున్సిపాలిటీలో పనిచేసే ఉద్యోగులు వారి పేరు మీద చెక్కులు వ్రాసుకోకూడదని ఆర్‌డిఎంఏ మసూద్ తెలిపారు. అలా చెక్కులు వ్రాయం అంటే అవినీతికి పడినట్లే అని అర్ధమవుతుంది. ఎలాంటి ఆధారాలు లేకుండానే సుమారు రూ.1.65లక్షల చెక్కులు వ్రాయడంతో పాటు తెలంగాణ ఫార్మేషన్ డేకు రూ.50వేలు పాటు వాటర్ లీకేజ్, కుక్కల పట్టివేత, వరదలు వచ్చిన సమయంలో శిబిరాలు ఏర్పాటుకు నిధులు ఇష్టానుసారంగా ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. అదేవిధంగా ఒక వాహనం ఖర్చు లక్ష రూపాయలు వ్రాసి పెట్టడంతో విచారణ అధికారి లక్ష రూపాయలు ఎలా వ్రాశారు. ఏ విధంగా వ్రాశారు. ఏమిటి అని ప్రశ్నించగా వారి వద్ద సమాధానం లేదు. వైరా మున్సిపలిటీలో జరిగిన అతిపెద్ద నిధుల కుంభకోణం అని చెప్పవచ్చును. మరింత పూర్తి స్థాయిలో విచారణ చేపడితే పూర్తిగా ఎన్ని నిధులు దుర్వినియోగం అయ్యాయి, ఎవరెవరి ఖాతాలకు చెల్లించారు. ఏ విధంగా మళ్లిరాఉ అనే దానిపై పూర్తిస్థాయి విచారణ చేపడితే ఒక స్పష్టత వస్తుంది. ఎన్ని లక్షలు దుర్వినియోగం అనేది కూడా తెలుస్తుంది. సుమారు కోటి పైనే నిధులు మళ్లీ ఉంటాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఓటు చోర్‌పై సంతకాల సేకరణ ప్రారంభం




**ప్రజాపక్షం/ మధిర :** బిజెపి ఓటు చోర్‌పై మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల రమణగుప్త తెలిపారు. మంగళవారం ఓటు చోర్‌పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ కేంద్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసినా ఎన్నికల కమీషన్ మాత్రం కేంద్రానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి అక్కడ ఓటు చోర్‌కు పాల్పడుతుందని పేర్కొన్నారు. మధిర పట్టణంలోని అన్ని డివిజన్లో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించామని ఇవి రాష్ట్రపతికి అందేలా చేరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షులు బండారు నర్సింహారావు, కోన నర్సింహారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఉచిత గాలి కుంటువ్యాధి నివారణ శిబిరాలు

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 15 నుండి నవంబర్ 15వ తేదీ వరకు అన్ని పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పండరి బాబు, మండల పశువైధ్యాధికారి డాక్టర్ ఉమాకుమారి తెలిపారు. పాడిపశు రైతులు తమ పశువులకు వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా తప్పనిసరిగా పశువైద్య సిబ్బందితో టీకాలు వేయించాలని తెలిపారు. ఈ నెల 15న బుధవారం సిద్దినేనిగూడెం, దెందుకూరు, 16న నాగవరప్పాడు, దెందుకూరు, 17, 18న నిధానపురం, ఖమ్మంపాడు, 21న మాటూరుపేట, ఖమ్మంపాడు, 23, 24 తేదీల్లో మడుపల్లి, చిలుకూరు, 25 నక్కలగరుబు, తొండగోపారం, 28న జిలుగుమాడు, రాయపట్నం, 29, 30న సిరిపురం, రాయపట్నం, 31న సిరిపురం, ఇల్లూరు, 1న నవంబర్ రొంపిమళ్ల, ఇల్లూరు, 3న మల్లారం,దేశినేనిపాలెం, 4న మల్లారం మహాదేవపురం, 6న జాలిముడి, మహాదేవపురం 7న రామచంద్రపురం, మధిర, 10న కృష్ణాపురం, మధిర, 11న వెంకటాపురం, మధిర, 12న ఆత్కూరు, మధిర, 13న వంగవీడు, మధిర, 14న ఇల్లెందులపాడు, మధిర, 15న మధిర గ్రామాల్లో గాలికుంటు వ్యాధి శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలను మండలంలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెంచిన ఫీజులను ఉపసంహరించుకోవాలి

-విద్యార్థులపై భారం మోపితే ఆందోళన తప్పదు
-ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, జార్జ్‌రెడ్డి పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విసికి వినతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాకతీయ విశ్వ విద్యాలయం పరిధిలో డిగ్రీ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను భారీగా పెంచారని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాకతీయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఖమ్మంలో పర్యటించిన సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విసి ప్రతాపరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మందా సురేష్ లు మాట్లాడుతూ కాకతీయ విశ్వ విద్యాలయం పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో డిగ్రీ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను భారీగా పెంచిందన్నారు. ఒక్కో విద్యార్థి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో రూ. 80 ఉండగా ఇప్పుడు రూ. 1200లకు పెంచిందని, రికగ్నేషన్ ఫీజు రూ. 400 నుంచి రూ. 800లకు, ఐయుడిఎఫ్ ఫీజు గతంలో రూ. 60 ఉండగా ఇప్పుడు రూ. 300లకు, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఫీజు గతంలో రూ.50 ఉండగా ఇప్పుడు రూ. 200లకు పెంచిందన్నారు. పరీక్ష ఫీజు మాత్రమే గతంలో మాదిరిగా రూ. 750 కొనసాగిస్తున్నారన్నారు. పెరిగిన ఫీజులతో ఒక్కో విద్యార్థిపై గతంలో కంటే రూ.1,910లు అదనంగా భారంగా పడుతుందన్నారు. పేద విద్యార్థులు పెరిగిన ఫీజులను కట్టే పరిస్థితిలో లేరని తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ఫీజుల భారం తగ్గించకపోతే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శ్యామల, రాము, శివ, గోపి, మనోజ్, శ్రీనాథ్, లోకేష్, సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

**ప్రజాపక్షం/ మధిర :** సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ కరస్పాండెంట్ మేరీ థామస్ అన్నారు. మంగళవారం హైస్కూల్‌లో అప్పర్ కిండర్ గార్డెన్(యుకెజి) పిల్లలతో సైన్స్ ఫేర్‌ను నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్‌కు సుమారు 120మంది విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను తయారు చేసి తల్లిదండ్రుల సహకారం తీసుకువచ్చారు. ఈ సైన్స్ ఫేర్‌ను ప్రారంభించిన మేరీ కరస్పాండెంట్ థామస్, ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్‌బెబి మాట్లాడుతూ పిల్లలకు శాస్త్రీయత పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ సైన్స్ ఫేర్ చాలా ఉపయోపడుతుందని అన్నారు. హైస్కూల్‌లో చదివి విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీదునిస్తూ అన్ని రకాల పోటీల్లో పోటీ పడే విధంగా నాణ్యమైన భోదనను అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ కో ఆర్డినేటర్ సిస్టర్ ఎల్సీ థామస్ టెండర్ గార్డెన్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, పాఠశాల అకాడమీ కో ఆర్డినేటర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ మధిర :** త్వరలో జరుగనున్న మండలస్థాయి పాఠశాలల క్రీడలను విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ అన్నారు. మంగళవారం మడుపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల నందు హెచ్‌ఎం, క్రీడల కన్వీనర్ తోట నర్సింహారావు అధ్యక్షతన మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీల నిర్వహణ సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ఈ సంవత్సరం మండలస్థాయి క్రీడలు మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధిర మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు మండలస్థాయిలో జరిగే ఈ క్రీడా పోటీల్లో అందరూ పాల్గొని ఎటువంటి వివాదాలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ విజయవంతం చేయాలని కోరారు. క్రీడలు విద్యార్థులకు మానసికోల్లాసంతో పాటు శారీరక పరిపుష్టిని పెంపొందిస్తాయని, గెలపాటములను పక్కనబెట్టి విద్యార్థులు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులందరూ సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో మాటూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.శ్రీహరి, ఖమ్మం జిల్లా ఎస్టీఎఫ్ జాయింట్ సెక్రటరీ పిడి చిన్ని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# టపాసుల దుకాణాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట మున్సిపాల్టీలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసే యజమానులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కమీషనర్ బి.నాగరాజు తెలిపారు. దీపావళి పర్వదినం సందర్భంగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసే యజమానులు ఈ నెల 17వ తేదీ సాయంత్రం 4గంటలలోగా మున్సిపాల్టీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇంటి పన్ను రసీదు జిరాక్స్, నల్లా పన్ను రశీదు, ఆధార్, పాన్ కార్డు జిరాక్స్, సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్, షాపు ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 2, నక్ష కాపీలు 3లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మున్సిపాల్టీ నిబంధనలను యజమానులు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.



# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం



**-కరోనా సమయంలోనూ ప్రజల మధ్యే ఉన్న**
**-ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఖమ్మంలో మంగళవారం ఖమ్మం నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమంలో ఖమ్మం నియోజక వర్గ నాయకులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం కృషి చేయాలన్నారు. దివంగత నేత మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో మూడుసార్లు ఎంఎల్‌ఏగా గెలిచారని ఆయనతో నాకు వ్యక్తిగత సంబంధం ఉందని ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. గత కార్పోరేషన్ ఎన్నికల్లో కరోనా వచ్చి అందరూ భయపడుతుంటే గోపీనాథ్ తన కార్యకర్తలతో ఖమ్మం వచ్చి ఖమ్మం కార్పోరేషన్ గెలుపులో ప్రధాన పాత్ర పోషించారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనం కష్టపడి పనిచేసి సునీతను గెలిపించి గోపీనాథ్ రుణం తీర్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దొంగ హామీలు ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. అభివృద్ధికి చిరునామాగా తెలంగాణను కేసిఆర్ తీర్చిదిద్దారన్నారు. సీతారామ ప్రాజెక్టుతో ఖమ్మం జిల్లాను సస్య శ్యామలం చేయాలన్నదే కేసిఆర్ లక్ష్యమన్నారు. కరోనా సమయంలో కూడా తాను ప్రజల మధ్యనే ఉన్నానని అజయ్‌కుమార్ తెలిపారు. గడప గడపకు తిరిగి నిత్యావసర వస్తువులను అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. ఆరోగ్యం బాగాలేక విశ్రాంతి తీసుకుంటున్నట్లు మరో మూడు నెలల్లో ప్రజల మధ్య ఉంటూ వాడ వాడల తిరుగుతానని అజయ్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఆర్‌జెసి కృష్ణ, సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, రఘునాథపాలెం అధ్యక్షులు వీరునాయక్,కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో 14 జీవో మాయ




**-నిబంధనలకు విరుద్ధంగా 14 జీవో పేర్లు**
**-అర్హత ఉన్నవారికి దక్కని చోటు**
**-జిల్లా కలెక్టర్ విచారణ చేపడితే వాస్తవాలు బయటికి**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో 14 జీవో అడ్డగోలు నియామకాలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఎవరు నచ్చితే వారిని 14 జీవోలో పెట్టుకోవడం ఇప్పుడు వైరాలో ఒక సాంప్రదాయంగా మారింది. ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్న వారికి 14 జీవోలో చోటు లేదు కాని ఇటీవల కాలంలో వైరా మున్సిపాలిటీలో ఏర్పడిన తర్వాత చేరిన కొత్తవారికి కాసుల వర్షం కురిపించిన వారికి 14 జీవోలో చేర్చారు అనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. వైరా మున్సిపాలిటీలో పని చేయకుండా పక్క మండలాల్లో వేరే ప్రాంతాల్లో నుండి వచ్చిన వారికి సైతం 14 జీవోలో స్థానం కల్పించారు. కాని సోమవారం పంచాయతీ నుండి పనిచేసిన వారికి 14 జీవోలో స్థానం లేదు. డబ్బు కొట్టు, 14 జీవో నిబంధనలు ఏమిటి? నిబంధనలోని అంశాలు ఏమిటి? 14 జీవోలో ఏమి ఉంది. ఆ నిబంధనలో అమలు అయ్యాయా అనేది ఒక్కసారి ఆలోచిస్తే వైరా మున్సిపాలిటీలో జరిగిన 14 జీవో మాయాజాలం బయటకు వస్తుంది. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వైరా మున్సిపాలిటీలో 14 జీవోలో ఎవరెవరు ఉన్నారు. అర్హులు ఉన్నారా అనర్హులు ఉన్నారా అనేది ఒక్కసారి దృష్టి సారిస్తే జరిగిన దందా బయటకు వస్తుంది. అర్హత ఉన్నవారిని కాకుండా అర్హత లేని వారిని 14 జీవోలో ఏ విధంగా జాయిన్ చేసుకున్నారు. జాయిన్ కావడానికి ఎంత డబ్బులు మట్టు చెప్పారు. అనేది కూడా ఇప్పుడు తెలియాల్సి ఉంది. అసలు 14జీవోలో ఎవరెవరి ప్రమేయం కొనసాగింది. స్థానికంగా ఉండే కార్మికులను 14 జీవోలో ఎందుకు చేర్పించలేదు. ఇతర మండలాల వారిని ఎలా 14 జీవోలో నిబంధనలకు విరుద్ధంగా పక్కదారిలో పేర్లు చేర్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 14జీవో నిబందనల ప్రకారం మున్సిపాలిటీలో కొంతమంది నిబంధనలు తుంగలోకి తొక్కి విధుల్లో జాయిన్ అయ్యి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. 14 జీవోలో ఉన్న వారిలో అర్హులు ఎంతమంది ఉన్నారు. ఎంతమంది అర్హత ఉండి కూడా చేర్చని ఉన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైరా మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న వారికి కనీసం జీతం పెంచిన సందర్భాలు కూడా లేవు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వైరా మున్సిపాలిటీలోని 14 జీవోపై దృష్టి సారించి నిబంధనల ప్రకారం ఎంతమంది ఉన్నారు నిబంధనలకు విరుద్ధంగా అనర్హులు ఎంతమంది ఉన్నారో ఒక్కసారి విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయని ప్రజలు కోరుతున్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సదస్సు

**పాల్గొన్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు**






**ప్రజాపక్షం/వైరా:** కృషి విజ్ఞాన కేంద్రం వైరా నందు వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్‌కుమార్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.రుక్మిణిదేవి, కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి.సుచరితాదేవి, వైరా డివిజన్ సహాయ సంచాలకులు కరుణశ్రీ, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు కృష్ణతేజ, శిరీష, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వి.చైతన్య, డాక్టర్ టి.పావని, ఫణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జె.హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ పంటల్లో ఆశిస్తున్న చీడపీడలు వాటిలో పాటించాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.రుక్మిణిదేవి మాట్లాడుతూ పత్తి, వరి తర్వాత రెండో పంటగా అపరాల సాగు, పరిశోధన స్థానంలో అందుబాటులో ఉన్న వివిద వంగడాల గురించి రైతాంగానికి సలహా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి.సుచరితదేవి మాట్లాడుతూ కెవికె ద్వారా రైతాంగానికి అందుతున్న నూతన సాంకేతిక వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ యూనివర్శిటీ నుంచి విడుదలవుతున్న కొత్త వంగడాలు, పంటను కాల్చకుండా వ్యవసాయ వ్యర్థాలను నేలలో కలియదున్నేలా చూసుకొని భూమి యొక్క సారాన్ని పెంపొందించుకోవాలని వివరించడం జరిగింది. వైరా వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు కరుణశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం వరి, మిరప పంటలో ఆశిస్తున్న చీడపీడలు వాటి సస్యరక్షణ రైతులు అధిక మొత్తంలో వాడుతున్న యూరియా వాడకాన్ని తగ్గించడం, ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం విద్యార్థిని, విద్యార్థులు, వివిధ గ్రామాల్లో వారు నేర్చుకున్న అనుభవాలు, కెవికె ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల మేనేజర్లు, వ్యవసాయ విద్యార్థిని, విద్యార్థులు, శాస్త్రవేత్తలు, రైతు సోదరులు, సోదరీమణులు,

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి కోసం అభిప్రాయ సేకరణ



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం తిరుమలాయపాలెం మండల కాంగ్రె స్ నాయకులు అభిప్రాయ సేకరణకు మం త్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యక్తిగత సహా యకులు దయాకర్‌రెడ్డి సూచనల మేరకు ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి అమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయ సేకరణకు హాజరయ్యారు. తిరుమలాయపాలెం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా రామకృష్ణ, మాజీ జెడ్పి టిసి మండల అధ్యక్షులు జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాస్, మందడి ఇజ్రాయిల్, మాజీ ఎంపిపి కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, ఓరా వెంకటేశ్వర్లు, తాడబోయిన కృష్ణ, పోట్ల కిరణ్, జడల నగేష్‌గౌడ్ తదితరుల హాజరై ఎఐసిసి ఇన్‌చార్జి మహేంద్ర జినిని కలిసి అభిప్రాయ సేకరణ విడివిడిగా అందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో ఎవరున్నారో ఎఐసిసి నిర్ణయం తీసుకుంటారని మండల కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పోలీస్‌స్టేషన్‌లో పెళ్లి జంటపై, హెడ్‌కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన వ్యక్తుల రిమాండ్



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్‌లో ప్రేమ వివాహం చేసుకున్న పెళ్లి జంట పై విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు కూసుమంచి సిఐ సంజీవ్, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోల్‌తండాకు చెందిన కీర్తన డోర్నకల్ మండలం మన్నెగూడెం తండాకు చెందిన ఆంగోత్ నవీన్ ఇరువురు ఇష్టంతో ప్రేమ వివాహం చేసుకోగా కీర్తన కుటుంబసభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కీర్తన కన్పించటం లేదని ఫిర్యాదు చేయగా ఎస్సై కూచిపూడి జగదీస్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా నవీన్ వద్ద ఉందని తెలిసి ఇద్దరిని పోలీస్‌స్టేషన్‌కు పిలించగా ఇరువురు పెళ్లి జంట మేము మేజర్లమని మాకు రక్షణ కల్పించాలని కోరగా పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న కీర్తన కుటుంబ సభ్యులు నవీన్ కుటుంబసభ్యులు ఘర్షణ పడగా పోలీస్‌స్టేషన్‌లో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. పెళ్లి జంటపై, హెడ్ కానిస్టేబుల్‌పై దాడి చేసి గాయపర్చిన ఆంగోత్ వివేక్, గుగులోత్ నవీన్, భూక్యా శంకర్‌లను గుర్తించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## మీడియాపై దురుసుగా ప్రవర్తించిన మున్సిపాలిటీ మేనేజర్

**-మేనేజర్ తీరుపై జర్నలిస్టుల ఆగ్రహం -ఆర్‌డిఎంకు ఫిర్యాదు**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ మీడియాపై తన దురుసు ప్రవర్తన అక్కసును వెల్లబుచ్చారు. మీడియాని ఎవరు లోనికి రానిచ్చారు. వారిని ఎందుకు కూర్చోనిచ్చారు అంటూ అక్కడున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే వైరా మున్సిపాల్ కార్యాలయానికి విచారణ నిమిత్తం వరంగల్ నుంచి ఆర్‌డిఎంఎ షాహిద్ మసూద్ వచ్చారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు అక్కడికి వెళ్లగడా మున్సిపాల్ సిబ్బందితో ఆర్‌డిఎంఎ మాట్లాడుతుండగా అక్కడికి వచ్చిన మీడియాను గమనించిన మున్సిపాల్ కమీషనర్ గురులింగం బయటకు వచ్చి రూమ్‌లో కూర్చోండి అని చెప్పి వెళ్లడం జరిగింది. దీంతో పక్కనే ఉన్న గదిలో మీడియా మిత్రులు కూర్చోగా ఒక్కసారిగా మేనేజర్ సుధాకర్ మీడియాని ఎందుకు లోపలికి రానిచ్చారు. వాళ్లని ఎందుకు ఇక్కడ కూర్చోనిచ్చారు. బయటికి పంపించడం అంటూ అక్కడున్న తోటి అధికారులను ఆదేశించారు. ఇదే విషయాన్ని మీడియా ప్రతినిధులు బయటికి వచ్చిన తర్వాత ఆర్‌డిఎంఏకి కమీషనర్‌కు వివరించారు. దీంతో మేనేజర్ తిరుపట్ల ఆర్‌డిఏమే ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. మీడియాపై అలా మాట్లాడకూడదు అంటూ సురకాయలు అంటించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి




**ప్రజాపక్షం/వైరా:** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ క్రింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 238 ప్రైవేటు విద్యా సంస్థల్లో 3000 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుతున్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం 20 సంవత్సరాల నుండి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి అమలవుతుంది. గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం రూ.180కోట్లు చెల్లించకపోవడంతో ప్రైవేటు విద్యాసంస్థల అసోసియేషన్ విద్యార్థులను పాఠశాలకు రాకుండా నిలుపుదల చేశారని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం వైరాలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 16వ తేదీన జరుగు క్యాబినెట్ సమావేశంలోపు బకాయిలు విడుదల చేయకపోతే 17వ తేదీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన కార్యక్రమం చేపడతారని, అనంతరం అక్టోబర్ 20వ తేదీ తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయాన్ని పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు ముట్టడి చేస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు బానోతు హరిచంద్‌నాయక్, దరావత్ నర్సింహారావు నాయక్, గుగులోతు రాజారం నాయక్, శ్రీనివాస్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు, పొట్టేటి మధుబాబు, ఎం.కిరణ్, గుగులోతు నరేష్, శాఖ పుల్లమ్మ, బానోతు లింగా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** వానా కాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర వేణుగోపాలరావుతో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాలో మంత్తం 138177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల అంచనా ఉందని అందులో సన్నరకం 202862 మెట్రిక్ టన్నులు కాగా, దొడ్డు రకం 35315 మెట్రిక్ టన్నులు ఉంటాయన్నారు. ఇందు కోసం 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2389, బి గ్రేడ్ రకానికి రూ.2369 అందిస్తారని, సన్నాలకు అదనంగు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తారని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, టార్బాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, తూకపు పరికరాలు, గన్నీ కంచులు అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల వద్ద ధాన్యం కొనేందుకు టోకెన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండే నివారించేందుకు సరిహద్దుల్లో ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి రుక్మిణి, మేనేజర్ త్రినాధ్ బాబు, డిసిఓ శ్రీనివాస్, బాబూరావు, వెంకటరమణ, మనోహర్, నరేందర్, ఆనందర రావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు

**-టన్ను చెరుకు ధర రూ.3578**
**-రైతులకు టన్ను కు రూ.500 బోనస్ ఇవ్వాలని కోరాం**
**-ముధకాన్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు రైతులకు అన్ని సబ్సిడీలతో కలిపి టన్ను రూ.3578.35 లను ఇవ్వనున్నట్లు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం వద్ద నున్న ఫ్యాక్టరీలో తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...ఈ ఏడాది క్రషింగ్ సీజన్ లో రైతులకు మద్దతు ధరను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీ నష్టాలలలో ఉన్నప్పటకీ రైతుల సంక్షేమం కోసం యాజమాన్యం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ.210 అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. చెరుకు రైతులకుచెరుకు నాటే వారికి 3 టన్నుల విత్తనం మరియు పిలకతోట లో ఖాళీలు పూరించటానికి 500 మొక్కలు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులకు ప్రధమ రైతుకు రూ.1 లక్ష, రెండో రైతులకు రూ.50 వేలు, మూడో బహుమతి రూ.25 వేల నగదు ను అందించనున్నట్లు ప్రకటించారు. అదే విధంగా అత్యధికంగా చెరుకు సరఫరా చేసిన, అధునిక పద్ధతిలో చెరుకు సాగు చేసిన రైతులకు, ఎక్కువ చెరుకు ను సరఫరా చేసిన రైతులకు యాంత్రీకరణ పద్ధతి, ప్రదర్శనా క్షేత్రంలో సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతులకు ప్రోత్సాహాలకుఅందించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఇతర రాష్ట్రాల మాధిరిగా టన్ను కు రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం ను చెరుకు పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో కోరినట్లు తెలిపారు. అదే విధంగా ఆయా మంత్రులను సమాఖ్య కలవనున్నట్లు తెలిపారు. 85 వేల మెట్రిక్ టన్నుల చెరకు ను గానుగ ఆడించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో క్రషింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు నూతన పద్ధతలు పాటించి దిగుబడి సాధించాలని కోరారు. ఫ్యాక్టరీ అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు.

# మణుగూరు ఏరియా హాస్పిటల్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించండి



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియా హాస్పిటల్ లో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని ఏఐటియూసి బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ వై. రాంగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణి కాలరిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో మణుగూరు సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ధర్నా చేసి డిప్యూటి సిఎంఓ జ్యోతిర్మయ్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ వై. రాంగోపాల్ మాట్లాడుతూ మణుగూరు సింగరేణి హాస్పిటల్ లో సరైన వైద్య సౌకర్యాలు లేక కార్మికులు, కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా గైనాకలోజిస్ట్, పిల్లల వైద్యులు లేక గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు వైద్యం కొరకు నానా అవస్థలు పడుతున్నారన్నారు. గర్భవతి మహిళలు 70 కిలోమీటర్లు సుమారు ప్రయాణం చేయడం వల్ల వారి పరిస్థితి ప్రాణాపాయంగా మారిందని, చిన్నపిల్లల తో ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. గర్భవతి మహిళలు తమ గర్భాన్ని కోల్పోవడం అత్యంత దురదృష్టకర సంఘటన అన్నారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ లో స్పెషలిస్ట్ డాక్టర్ లను నియమించాలని గుర్తింపు సంఘం ఐటిటీయూసిగా పలు మార్లు వినతి పత్రాలు, ఏరియా స్ట్రక్చర్ సమావేశం లో కూడా డిమాండ్ చేశామని, కార్మికులు వారి కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నా యాజమాన్యం పట్టించు కోవడం లేదని అన్నారు. సింగరేణి హాస్పిటల్ కేవలం కొత్తగూడెంకి రిఫరల్ చేసే ఫస్ట్ ఎయిడ్ సెంటర్ గా మారిందని విమర్శించారు. ఏరియా హాస్పిటల్ లో సరియైన వసతులు లేవని, సరియైన మందులు కూడా అందుబాటులో లేవని కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడితే బాధ్యత గల గుర్తింపు సంఘంగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సింగరేణికి అత్యంత ఆదాయాన్ని అందించే మణుగూరు ఏరియా కి ఇటువంటి పరిస్థితి రావడం దురదృష్టం అని అన్నారు. యాజమాన్యం వెంటనే మణుగూరు ఏరియా హాస్పిటల్ కి గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ లను నియమించి, సరియైన వసతులు, మెడిసిన్స్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ ఎమ్ వి రామ నరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ మేకల ఈశ్వరరావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్, పిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, సాయి ప్రకాష్ చారి, బి రవికుమార్, శ్రీనివాసరావు, అంతోని రవి, రత్నం శివకుమార్, రామారావు, దండు విజయ్ కుమార్, నరహరి, రవిశంకర్, లోద్ కార్తీక్ , మంద కోటేశ్వరరావు, చొప్ప సుధాకర్, విఆర్ఎమ్ రెడ్డి, సురేష్, త్రినాథ్ గోపాల్ రావు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు తయారు చేయాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రామవరం నేతాజీ క్యాంపస్‌లో నిర్మించిన హాస్టల్ భవన సముదాయం పూర్తిగా అందుబాటులోనికి వచ్చేందుకు ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు తయారు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. వందమంది విద్యార్థుల కోసం నిర్మించిన ఈ భవనం పూర్తిగా అందుబాటులోకి వచ్చేందుకు బిసి సంక్షేమాధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నేతాజీ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన భవనాల మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తరగతి గదుల్లో కాసేపు విద్యార్థులతో ముచ్చటించి వారి నోటు పుస్తకాలు పరిశీలించారు. పాఠశాలకు కావాల్సిన చిన్నచిన్న మరమ్మత్తులకు స్కూల్ గ్రాంట్‌లు ఉపయోగించుకోవాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా పచ్చదనం ఉట్టిపడేలా ఏఏపిసి స్వచ్ఛ మిత్రులతో ఎప్పటికప్పుడు మొక్కలు నాటాలన్నారు. పాఠశాల స్థలానికి సంబంధించి హద్దులు నిర్మించి పెన్సింగ్ ఏర్పాటు చేసేలా చూడాలని తహశిల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమాధికారి విజయలక్ష్మి , ఎస్సీ సంక్షేమాధికారి శ్రీలత, బిసి గురుకుల ఆర్సిఓ రాంబాబు, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులుతో పాటు రాజగోపాల్, ద్రౌపది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సామర్థ్యాల పెంపుదలకు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పిల్లల్లో సామర్థ్యాల పెంపుదలలో ప్రధానోపాధ్యాయులు ప్రథమ భూమిక పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల మౌళిక వసతుల అభివృద్ధి తన బాధ్యత అని, పిల్లల సామార్థ్యాల పెంపుదల కోసం ఉపాధ్యాయులను ఉత్తేజ పరచడం ప్రధానోపాధ్యాయులు బాధ్యత అన్నారు. దీనిని విస్మరిస్తే విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం అవుతుందని చెప్పారు. ఉపాధ్యాలు ఆంగ్లము, గణితం, సైన్స్ పాఠ్యాంశాలపై మరింత పట్టు పెంచుకుని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా భోదించాలన్నారు. మరో ప్రక్క పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టి పాఠశాల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. రాబోయో పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా విద్యార్థులకు ప్రత్యేక ట్యూషన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నాగలక్ష్మి , అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, సమ్మిళిత, విద్యా కోఆర్డినేటర్ ఎస్‌కే సైదులు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ సతీష్‌కుమార్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ ఎస్ మాధవరావు, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగ కార్యదర్శి నీరజ, జగన్, నందకిషోర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



**ప్రజాపక్షం/మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మంగళవారం మణుగూరు పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా సందర్శించారు. గత కొద్ది కాలంగా మణుగూరు పోలీస్ స్టేషన్ మీద ఏసీబీ దాడులు జరగటం, ఒక సీఐ ఒక ఎస్సై జాడల్లో పట్టుబడటం, అదేవిధంగా మణుగూరులో పనిచేస్తున్న నలుగురు కానిస్టేబుళ్లు లంచాలు తీసుకున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరిగిన క్రమంలో వారిని ఎస్పీ కారణంగా ఎటాచ్ చేసినట్టుగా సమాచారం. ఈ క్రమంలోనే ఎస్పి మణుగూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారని తెలుస్తుంది. అదేవిధంగా తెలంగాణ డిజిపి ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని సివిల్ మేటర్ లో పోలీసులు తల దూర్చొద్దని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా బాస్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ సందర్శించి సివిల్ మేటర్ల విషయంలో తగిన జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారని ఇందుకోసం అంతర్గతంగా మీటింగ్‌లు ఏర్పాటు చేసి హెచ్చరికలు జారీ చేస్తున్నారని తెలుస్తుంది.

# ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు సూచించారు. మండలం లోని చెన్నారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఆధార్ కేంద్రం ను ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులు ఆధార్ కేంద్రం ను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా యంఈవో మాట్లా డారు. ఆధార్ కార్డు లేని విద్యార్థులు కొత్త కార్డు కోసం చేయించుకోవాలని సూచించారు. అదే విధంగా ఆధార్ కార్డులో తప్పులు, సవరణ లు చేసుకునే వీలు ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సౌలభ్యం కోసం ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ పాఠశాల లో విద్యార్థులు ఆధార్ కార్డు ను చేయించుకోవాలని అన్నారు. కేంద్రాల పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పనులను పరిశీలించిన జిల్లా విద్యాధికారి



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న మైనర్ రిపేర్స్ పనులను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె రవిబాబు పరిశీలించారు. ఈసందర్భంగా త్వరిగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఫిజిక్స్ వాలా, పోటీ పరీక్షలకు సంబంధించిన ఆన్లైన్ తరగతులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. యుడైస్, అప్పార్‌లను కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతంను పెంచాలని దానితో పాటు విద్యార్థులకు పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు కూడా నిర్వహించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి, కళాశాలలో జరుగుతున్న విషయాలని వివరించారు.

# ఓట్ చోరీపై సంతకాల సేకరణ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ ఏడవ వార్డులో మంగళవారం ఓటు చోరీపై ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు. పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఓట్ చోరీపై కాంగ్రెస్ నాయకులు షరీఫ్, రామారావు, సూర్యలు సంతకాల సేకరణ నిర్వహించినట్లు తెలిపారు.